
# సాము

బి.పి.కరుణాకర్



వీరాస్వామి డాక్టరు గోవిందరావు కాళ్ళమీద పడి "సత్తెం డాక్టరుగారూ. ఇయ్యాళ అంతా పిచ్చిపిచ్చిగా ఉండి తాగినానండి. మునుపు ఎప్పుడూ తాగలేదండీ ఇక తాగనంటే తాగను. తాగితే అప్పుడనండి. ఈ ఒక్కసారికి మీరు క్షమించి వదిలేయండి" అంటూ బొంగురుపోయిన కంఠంతో బ్రతిమలాడసాగాడు.

గోవిందరావు కాళ్ళు వెనక్కి లాక్కున్నాడు. సిగరెట్ ఏష్ట్రేలో పడేశాడు, "లే లేచి నిలబడు" అన్నాడు చిన్నగా.

వీరాస్వామి లేచి నిలబడ్డాడు. తలకు చుట్టుకుని ఉన్న ఎర్రటి సారల తువాలు తీసి కళ్ళు తుడుచుకున్నాడు.

"నువ్వేం పని చేస్తుంటావు?" అడిగాడు గోవిందరావు.

"రిక్షా లాగుతానండి."

"రోజుకెంత సంపాయిస్తావు?"

"ఇంతని లేదండీ ... ఒక్కోరోజు రిబ్బా బాడుగ డబ్బుకూడ రాదండి. ఒక్కోరోజు నాలుగూ అయిదూ మిగులుతాయండీ."

"ఈ తాగుడుకి రోజూ ఎంత తగలేస్తుంటావు?"

"పెమాణ పూర్తిగా చెబుతున్నాను. డాక్టరుగారూ నేనెప్పుడూ తాగలేదు. ఇదే పెదమం."

ఈ ప్రథమం అయినా ఎందుకు తాగావు?"

వీరాస్వామి జవాబు చెప్పలేదు.

"త్వరగా చెప్పు. నాకు అవతల చాలా పనులున్నాయి" అని వాచీ చూసుకున్నాడు గోవిందరావు. తొమ్మిదీ నలభై అయింది. గదిలో లైటు బల్బు గాలికి వణుకుతూ వూగుతూంది.

"చెప్పకూడని కారణం ఏమయినా వుందా?"

"లేదండి...అప్పికి..."

"అప్పి ఎవరు?"

"... ... ..."

"నీకు పెళ్ళి అయిందా?"

"కాలేదండీ."

గోవిందరావు జేబులోంచి పెన్ తీసి క్యాప్ ఎడం చేత్తో పట్టుకుని రిపోర్టు కాయితం ముందుకు లాగుతున్నాడు. తలెత్తి వీరాస్వామి కళ్ళల్లోకి చూశాడు. "నువ్వు తాగి వున్నట్లు వ్రాస్తున్నాను" అన్నాడు.

వీరాస్వామి ఉలిక్కిపడ్డాడు. "డాక్టరుగారు మీకు దండం పెడతానండీ నేనిక తాగను .." అన్నాడు.

"మరి ఇహ తాగవని నాకు నమ్మకం ఏమిటి?"

వీరాస్వామి మాట్లాడలేదు. అతని పెదాలు విపరీతంగా వణుకుతున్నాయి. కళ్ళల్లో దుఃఖం గిర్రున తిరుగుతోంది.

"ఒకసారి జైలుకెడితే మళ్ళీ తాగాలనిపించదు. తాగవు. ఏమంటావు?" నవ్వుతూ అన్నాడు గోవిందరావు.

వీరాస్వామి ఏదో చెప్పబోయాడు; గొంతు పెగిలి మాటలు రావటంలేదు. గొంతు నిండా దుఃఖం

"ఎప్పుడైనా జైలుకెళ్ళావా?"

"ఎళ్ళలేదండి."

"ఒక్కసారి వెళ్ళు ఏం?" అని కాయితంమీద ఏదో రాని సంతకం చేశాడు గోవిందరావు.

వీరాస్వామి ఉపిరిబిగబట్టి ముందుకు వంగి కాయితంవంక చూశాడు. అక్షరాలు ఇంగ్లీషులో బిబిజిగా ఉన్నాయి.

గోవిందరావు తలెత్తి "బైట ఉన్న పోలీసును పిలు" అన్నాడు.

వీరాస్వామి గోవిందరావువంక రెండు క్షణాలు దీనంగా చూసాడు. రెండు చేతులూ జోడించి. "డాక్టరుగారూ..." అంటూ ఏదో అనబోయాడు.

గోవిందరావు వీరాస్వామి మాటలకు అడ్డొచ్చి "బైట పోలీసులున్నారు. వాళ్ళను పిలవమన్నాను." అన్నాడు విసుగా.

వీరాస్వామి చటుక్కున వెనక్కి తిరిగి విసురుగా తలుపువైపు నడిచాడు. ఇప్పుడు కొద్దిగా మిగిలి వుంది. మెదడు ఎవరో ... పెట్టినట్లుంది. నూట బాగా తగ్గింది. తలుపు గోడకానుకుని వరండాలోకి చూశాడు బెంచిమీద ఒక పోలీసు కూర్చుని కునుకుపాట్లు పడుతున్నాడు. రెండోతను వరండా చివర నర్సుతో ఏదో మాట్లాడుతున్నాడు. లైటు వెలుగుకు గచ్చు మెరుస్తూ కళ్ళల్లో గుచ్చుకుంటోంది.

"కానిస్టేబులుగారూ! డాక్టరుబాబు తమర్ని పిలుస్తున్నారు." అన్నాడు వీరాస్వామి.

కునికిపాట్లు పడుతున్న పోలీసు ఉలిక్కిపడి లేచి నుంచున్నాడు. నర్సుతో మాటాడుతున్న కుర్ర పోలీసు తల అయినా తిప్పలేదు.

"ఏరా? పరీక్ష అయిపోనాదా?" అడిగాడు పోలీసు.

వీరాస్వామి తలూపాడు. తల బరువుగా ఉంది.

పోలీసు లోపలకు నడిచాడు వీరాస్వామి పోలీసు వెనుకనే నడిచాడు.

గోవిందరావు బల్లమీదవున్న కాయితం పోలీసుకందించి, 'తాగలేదు!" అన్నాడు.

పోలీసు గోవిందరావు ముఖంలోకి చూశాడు. రెండు క్షణాలు ఆగి నమ్మలేనట్లు తల అడ్డంగా ఆడించాడు. రిపోర్టుతనకు అర్థం కాకపోయినా ఓ సారి చూసి మడిచి జేబులో పెట్టుకున్నాడు.

వీరాస్వామి కళ్ళు ఆనందంతో మెరిశాయి. రెండు చేతులు జోడించి గోవిందరావుకు నమస్కరించాడు. పోలీసు అటెన్షన్ పోజులోకి వచ్చి సెల్యూట్ చేసి వెనక్కి తిరిగాడు

"పదరా పద ఇయ్యాళ నీ అదృష్టం బాగా ఉండాదిలే" అన్నాడు ముందుకు నడుస్తూ.

వీరాస్వామి పోలీసు ముఖంలోకి చూసి చిన్నగా నవ్వాడు.

బూట్లు చప్పుడు వరండా దాటింది. ఫేన్ మెల్లగా తిరుగుతోంది. ప్రక్కగదిలో నర్సు నవ్వు రెండుక్షణాలు వినిపించి ఆగిపోయింది. నీళ్ళ పంపులోంచి వస్తున్న చప్పుడు చిన్నగా వినిపిస్తోంది. గోవిందరావు బల్లమీదకు వంగి మెడికల్ జర్నల్ అందుకొని పేజీలుతిప్పాడు. మధ్య పేజీల్లో "ఆల్కహాల్ వర్సస్ సైకాలజీ" ఉంది. చదివిన వ్యాసమే. జర్నల్‌మూసి బల్లమీద పెట్టాడు. చిన్నగా నిట్టూర్చి కుర్చీకి చేరగిలబడి కూర్చున్నాడు. వీరాస్వామి మళ్ళీ తాగుతాడంటే...ఊహూంతనకు నమ్మబుద్ధి కావడంలేదు. తాగితే? పోనీ జేబులోంచి సిగరెట్ పేకెట్ తీసి. అందులోంచి ఓ సిగరెట్ తీసి వెలిగించాడు. ఆరిపోయిన అగ్గిపుల్లను ఏష్ట్రేలో పడేస్తుంటే వరండాలో బూట్లధ్వని వినిపించింది. తలెత్తి చూశాడు. చేతిలో ఉన్న సిగరెట్ జారి క్రిందపడింది. దాన్ని ఏష్ట్రేలో పడేసి లేచి నిలుచునేంతలో హాస్పటల్ సూపరింటెండెంటు వెంకటేశ్వర్లు గదిలోకి విసురుగా వచ్చాడు. అతని వెనకాల ఇద్దరు పోలీసులు వీరాస్వామి, నర్సులు. వార్డు బోయ్‌లు ఉన్నారు. అతని చేతిలో రిపోర్టు వుంది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. ముఖం కందిపోయి ఉంది.

"డాక్టర్: వీడిని నిజంగా ఎగ్జామిన్ చేశావా" అడిగాడు వెంకటేశ్వర్లు.

గోవిందరావు వెంకటేశ్వర్లు ముఖంలోకిపరీక్షగా చూశాడు. "చేశానండీ" అన్నాడు.

"నా సమక్షంలో మళ్ళీ చేయండి"

"మళ్ళీనా?"

"అవును మళ్ళీఏం?" అరిచాడు వెంకటేశ్వర్లు

గోవిందరావు తల వంచుకున్నాడు. ఇటువంటి పరిస్థితి ఎదురవుతుందని తను ఊహించలేదు. తనను ఏ విషయంలోనైనా పట్టుకుని నొక్కుదామని వెంకటేశ్వర్లు ప్రయత్నిస్తున్నాడని తను విన్నాడు కాని, నిజం అనుకోలేదు. పరిస్థితి తన చేయి జారిపోయింది. తప్పు తప్పే.

"క్విక్ క్విక్" అంటున్నాడు వెంకటేశ్వర్లు.

గోవిందరావు తలెత్తి చిన్నగా నవ్వాడు. "తప్పదంటారా?" అడిగాడు.

వెంకటేశ్వర్లు బుసలుకొడుతూ, "వాట్ డూ యూ మీన్ బై ఇట్?" అన్నాడు

గోవిందరావు జవాబు చెప్పలేదు. రెండు క్షణాలు తీక్షణంగా వెంకటేశ్వర్లు ముఖంలోకి చూశాడు. చూపు తిప్పి వీరాస్వామివంక చూశాడు. వీరాస్వామి కళ్ళు మూసుకుని ఉన్నాడు. కనుకొలుకుల్లో నీరు నిలిచి ఉంది. తల వొంచుకొని కుర్చీలో కూర్చుని కాయితం ఒకటి అందుకుని పెన్ తీశాడు. చేయివొణుకుతోంది. ముందుకుజరిగి రాజీనామా ఎట్లా రాయాలో ఆలోచించసాగాడు. ఒక్కరోజు క్రొందీలేనిదే గడపనివెంకటేశ్వర్లు బుర్రలో ఆలోచనలు తిరగసాగాయి.

ఉత్తమ చికిత్స



ఏకారణముచే తనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు

20 పైసల స్టాంపుతో సంప్రదించండి.

సెక్సు స్పెషలిస్టు
డా॥ ఎ. పూర్ణచంద్రరావు
N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
(P.W.D క్వార్టర్సు), గవర్నరుపేట, విజయవాడ-2.

ప్రగతి
సచిత్ర వారపత్రిక

ప్రారంభోత్సవ సందర్భంగా

[illegible] మా శుభాకాంక్షలు

Telegram : 'NELSONCO'
Post Box No. 452

Telephone Nos. 35150, 33122

NELSON & CO.
THE FINE ART TYPE FOUNDRY
( Estd. 1916 )

62, Samipillai Street :: MADRAS-7